క్లుప్తంగా

బాల భోగ మహా నైవేద్యానికి విరాళం

కపిలేశ్వరపురం: అంగరలోని వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామికి బాల భోగ మహానైవేద్యం సమర్పణ నిమిత్తం అంగర గ్రామానికి చెందిన దాసర లక్ష్మణమూర్తి, జగదాంబ దంపతులు కుమారుడు దాసర పట్టాభి రామస్వామి, హిమబిందు దంపతులు రూ.33 వేలు విరాళంగా అందజేశారు. విరాళం సొమ్మును ఆలయ నిర్వాహకులకు అందజేశారు. విరాళ సొమ్ముతో స్వామికి నైవేద్యాన్ని సమర్పించి భక్తులకు ప్రసాదంగా అందజేయనున్నట్టు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

గ్రామాల్లో ఆధార్ ప్రత్యేక శిబిరాలు

కపిలేశ్వరపురం: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఆధార్ నవీకరణ శిబిరాలు నిర్వహించారు. ఎంపీడీఓ కె.రత్నకుమారి పర్యవేక్షణలో వెదురుమూడి, వాకతిప్ప, నల్లూరు సచివాలయాల్లో రెండు రోజుల పాటు నిర్వహించిన శిబిరాల్లో విద్యార్థుల ఆధార్ వివరాలను నవీకరించారు. ఆయా శిబిరాల్లో కపిలేశ్వరపురం, వల్లూరు, టేకి సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు ఇనుమర్తి మల్లేశ్వరరావు, కోరా దొరబాబు, ఫణీంద్ర సేవలందించారు. గురు, శుక్రవారాల్లో అంగరలోని శ్రీసిద్ధార్థ కళాశాల, కోరుమిల్లి సచివాలయాల్లోనూ నవీకరణ శిబిరాలను నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ రత్నకుమారి తెలిపారు.

సచివాలయాల్లో నీటి సంఘాల ఓటర్ల జాబితా ఉంచాలి

కాజులూరు: సచివాలయాల్లో నీటి సంఘాల ఓటర్ల జాబితాను ప్రదర్శించాలని రైతుసంఘం నాయకుడు, తణుకువాడ పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ తాడి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మొగలిపాలెంలో ఆయన మాట్లాడుతూ నీటి సంఘాల ఎన్నికకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడదల చేసిందన్నారు. ఓటర్ల జాబితాను సైతం సిద్ధం చేసినట్టు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చెబుతున్నారని అయితే ఎవరెవరికి ఏ కాలువ పరిధిలో ఓట్లు ఉన్నాయో రైతులకు అర్థం కావటం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రతి గ్రామ సచివాలయంలోనూ ఆయా గ్రామాల ఓటర్ల జాబితాలను ఉండాలన్నారు.

30న మండపేట మున్సిపల్ సమావేశం

మండపేట: మండపేట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 30వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుందని కమిషనర్ రంగారావు తెలిపారు. చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి సభ్యులందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ పార్టీ మండపేట కో- ఆర్డినేటర్‌గా కామన

మండపేట: ఏఐసీసీ సభ్యుడు కామన ప్రభాకరరావును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆ పార్టీ మండపేట నియోజకవర్గ కో- ఆర్డినేటర్‌గా నియమించింది. ఈ మేరకు బుధవారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన 2014, 19, 24 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున మండపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేశారు. జిల్లాల పునర్విభజన తర్వాత అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కూడా పనిచేసి జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేశారు.

కంట్రోల్ రూం ఏర్పాటు

రామచంద్రపురం: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా మారి నాలుగు రోజులు పాటు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. అత్యవసర సమయాల్లో సహాయం అందించడానికి కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్టు అధికారులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏదైనా అవసరమైతే రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నంబర్ 08857-245166 నంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు.

ధ్వజ స్తంభం నిర్మాణానికి రూ.1,01,116 విరాళం


కాపవరంలో మంత్రి సుభాష్ చేతుల మీదుగా విరాళం అందజేస్తున్న దాతలు

రామచంద్రపురం రూరల్: కాపవరంలో ఉన్న భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయ ధ్వజ స్తంభం శిథిలావస్థకు చేరడంతో నూతన ధ్వజ స్తంభం నిర్మాణానికి దాతలు వత్సవాయి వీరవెంకట సత్యవల్లి నరసింహరాజు, నాగలక్ష్మి, సాయి వైదిక, సాయి విష్ణు రూ.1,01,116లు విరాళంగా అందజేశారు. వారి పెద్దలు తిరుమలరాజు జగ్గరాజు, తిరుమల రాజు సత్యనారాయణరాజు, సుబ్బలక్ష్మి జ్ఞాపకార్థం అందజేసిన ఈ విరాళాన్ని బుధవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా అందించారు కార్యక్రమంలో ఎంపీటీసీ రెడ్నం సతీష్, గ్రామ పెద్దలు ములగపాటి సత్యనారాయణరాజు, ముద్రగడ వీరబాబు, సంబర అన్నపూర్ణ, వీఆర్ఓ నరహరశెట్టి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మలుపులు.. ప్రమాదాలకు పిలుపులు

- నియోజకవర్గంలో పలు డేంజర్ స్పాట్లు
- నరిదిద్దని అధికారులు



కె. గంగవరం మండలం యర్రపోతవరం గ్రామం వద్ద ప్రమాదకరమైన మలుపు

రామచంద్రపురం: రహదారుల్లో మలుపులు ప్రమాదకరంగా మారాయి. ఈ మలుపుల వద్ద ఎన్ని ప్రమాదాలు జరిగినా అధికారులు పట్టించుకోవడం లేదు. నియోజకవర్గంలోని ప్రధానమైన రహదారుల్లోని ప్రమాదకర మలుపులు, జంక్షన్లు ప్రయాణికులను హడలెత్తిస్తున్నాయి. పట్టణానికి సమీపంలోని నుంచి వేసిన బైపాస్ రోడ్డులో పసలపూడి వద్ద కాకినాడ-మండపేట-రామచంద్రపురంలకు వెళ్లే ప్రధానమైన మలుపు ఉంది. ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రివేళల్లో ఏ వాహనం ఎటువైపునకు వెళుతుందో తెలియక వాహనదారులు తికమక పడుతూ ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ప్రమాదాలు జరిగి చాలా మంది గాయాలపాలయ్యారు.

నియోజకవర్గంలోని మూడు మండలాల్లో ప్రమాదాకర మలుపులు ప్రమాదాలను పిలుస్తున్నాయి. రామచంద్రపురం మండలంలోని కాకినాడ రహదారిలో ఓదూరు వద్ద గల ఎస్ టర్నింగ్ ప్రమాదకరంగా ఉంది. ఇక్కడ కనీసం హెచ్చరిక బోర్డులైనా ఏర్పాటు చేయలేదు. ఇదే ప్రదేశంలో ఏడాదికి అయిదు నుంచి ఆరు వరకూ పెద్ద పెద్ద ప్రమాదాలు సంభవిస్తున్నాయి. పలువురు మృత్యువాత పడ్డారు. ఇక్కడ ఉన్న ఎస్ టర్నింగ్‌లో వాహనాలు సైతం పక్కనే గల ఇళ్లలోనికి దూసుకుపోతున్నాయి. ఇదే రహదారిలో మండలంలోని కాకినాడ, రామచంద్రపురం రహదారిలో ఓదూరు దాటిన తరువాత నరసాపురపుపేట రోడ్డులో మరో ఎస్ టర్నింగ్ ఉంది. ఇక్కడ ఏకంగా కార్లు, బస్సులు పక్కనే ఉన్న వరి చేలలోనికి దూసుకుపోతున్నాయి. ఇక్కడ అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయి.


రామచంద్రపురం మండలం ఓదూరు వద్ద ప్రమాదభరితంగా ఉన్న ఎస్ టర్నింగ్


రామచంద్రపురం బైపాస్ రోడ్డులో పసలపూడి వద్ద ప్రమాదకరంగా ఉన్న జంక్షన్

కె.గంగవరం మండలంలో..

ఈ మండల పరిధిలోని యానాం- ద్రాక్షారామ రోడ్డులో వేగాయమ్మపేట- యర్రపోతవరం వద్ద ఇంజరం కెనాల్‌ను ఆనుకుని ఉన్న ప్రధాన మలుపు ప్రమాదకరమైంది. గతంలో ఇక్కడ ఒక జంటను దారుణంగా లారీ ఢీకొంది. వారు అక్కడిక్కడే మృతి చెందారు. మండలంలోని కె.గంగవరం - అంగర ప్రధాన రహదారిలో తామరపల్లి, సత్యవాడ, గ్రామాల వద్ద గల మలుపుల్లో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

కాజులూరు మండలంలో..

మండలంలోని కాకినాడ- కోటిపల్లి ప్రధాన రహదారిలో పలు చోట్ల ఉన్న జంక్షన్లు ప్రమాదకరంగా మారాయి. జగన్నాథగిరి, ఆర్యవటం వద్ద గల మలుపు కూడా ప్రమాదాలకు నిలయంగానే మారింది. ఈ రోడ్డులో నిత్యం ఇసుక లారీలు, బస్సులు తిరగటంతో ప్రమాదకరంగా ఉన్నాయి. ప్రమాదాలు జరుగుతున్న మలుపులు వద్ద ప్రమాదాలను శాశ్వతంగా నివారించాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకోకపోవటంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఎస్ టర్నింగ్‌లు ఉన్న చోట ఆక్రమణలు తొలగించి రోడ్డును వెడల్పు చేయాల్సి ఉంది. కాగా వేగాయమ్మపేట, యర్రపోతవరం వద్ద గల మలుపులోని కల్వర్టును వెడల్పు చేస్తున్నట్టు అప్పట్లో అధికారులు ప్రకటించినా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

పేదలను ఆదుకునేందుకే క్రిస్టియన్ కౌన్సిల్

- వ్యవస్థాపకుడు శ్యామ్‌పాల్
- మండపేటలో కౌన్సిల్ సమావేశం


సమావేశానికి హాజరైన క్రిస్టియన్ నాయకులు

మండపేట: క్రైస్తవ మతంలోని అనేక సంఘాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఏర్పాటు చేసినట్టు కౌన్సిల్ వ్యవస్థాపకుడు శ్యామ్‌పాల్ అన్నారు. నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ సమావేశాన్ని బుధవారం పట్టణంలోని పెద్దకాలువ వంతెన దిగువన గల ఏసుక్రీస్తు మహిమ కిరీటి ఆవరణలో నిర్వహించారు. సంస్థ జాతీయ కార్యదర్శి సంగీతాపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఫౌండర్ ప్రెసిడెంట్ శ్యామ్‌పాల్, నార్త్ ఈస్ట్ ఇన్‌చార్జ్ నందకుమార్ గురుంగ పాల్గొన్నారు. సందర్భంగా శ్యామ్‌పాల్ మాట్లాడుతూ దేశంలోని 28 రాష్ట్రాల్లో ఈ సంస్థ నడుస్తోందన్నారు. ప్రభుత్వం ద్వారా అందే పథకాలను అర్హులైన వారికి అందేలా తమ సంస్థ ద్వారా చూస్తామన్నారు. నందకుమార్ మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో అనేక పాఠశాలలు, కళాశాలలు నడుస్తున్నాయన్నారు. సేవా దృక్పథం, విద్య, వైద్య రంగాలలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ సహాయ పడుతుందని వివరించారు. కార్యక్రమంలో రెవరెండ్ బిషప్ సంజయ్ ఆనంద్, ఎన్‌సీసీ జార్ఖండ్ ప్రెసిడెంట్ సాల్మన్ రాజ్ , నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బ్యుల, బత్తుల ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తుపానుతో అప్రమత్తంగా ఉండాలి


చేదువాడలో రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ శివకుమార్, మండల వ్యవసాయాధికారి అశోక్

కాజులూరు: బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుపాను ప్రభావంపై రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసీల్దారు ఎల్.శివకుమార్ అన్నారు. బుధవారం మండలంలో పలు గ్రామాలో తహసీల్దార్ శివకుమార్, మండల వ్యవసాయాధికారి వి.అశోక్ తదితర అధికారులు పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, విక్రయాలను పరిశీలించారు. ఈ సందర్భగా చేదువాడలో ఆయన మాట్లాడుతూ బంగాళాకాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా మారే అవకాశం ఉందని దాని ద్వారా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, రైతులు పంటను ఒబ్బిడి చేసుకోవాలని కోరారు. వీలుకాని పక్షంలో ధాన్యాన్ని కళ్లాల్లో రాసులుగా పోసుకుని గడ్డి, బరకాలు కప్పుకోవాలన్నారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

ఆరు రోజులు వేచి ఉండాలి

కపిలేశ్వరపురం: అల్పపీడనం ప్రభావం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి కేవీఎస్‌రమేష్ సూచించారు. మండలంలోని 17 గ్రామాల్లోని 15,770 ఎకరాల్లో వరిని సాగు చేయగా 15,660 ఎకరాల్లో వరికోతలు పూర్తయి, 99 శాతం నమోదు అయ్యిందన్నారు. వాకతిప్ప గ్రామ పరిసరాల్లోని ఆయకట్టులో కొంత మేర కోతకు మిగిలి ఉందన్నారు. వారంతా ఆరు రోజులు పాటు వేచి చూడాలని సూచించారు. ఈనెల 30, డిసెంబర్ 1, 2 తేదీల్లో పరిసర ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశమున్నట్టు ఉన్నతాధికారులు అంచనా వేశారన్నారు. ధాన్యం ఆరబెట్టుకునే దశలో ఉన్న రైతులు ఎప్పటికపుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని త్వరగా రైసుమిల్లులకు తరలించుకోవాలని, మరింత మంచి ధరకోసం వేచి చూడాలనుకునే రైతులు తమ ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాల్లో నిల్వ చేసుకోవాలని రమేష్‌కుమార్ సూచించారు.

సంగమేశ్వరంలో చైర్‌పర్సన్ పూజలు


సంఘమేశ్వరంలో పూజలు నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ దుర్గారాణి

మండపేట: మండలంలోని ఏడిద గ్రామంలో ప్రసిద్ధి చెందిన సంఘమేశ్వర ఆలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి పూజలు నిర్వహించారు. కార్తికమాసం చివరి రోజులు కావడంతో బుధవారం సంఘమేశ్వరంలో కొలువైన స్వయంవర పార్వతీ సమేత సంఘమేశ్వరస్వామి వారికి దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆదమరిస్తే అంతే..

కె.గంగవరం: యర్రపోతవరం-శివల రహదారి ప్రమాదకరంగా మారింది. యర్రపోతవరం వంతెన వద్ద నుంచి ఊరి చివరి వరకు ఉన్న రహదారి మరీ అధ్వానంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారిందని గ్రామస్తులు అంటున్నారు. రోడ్డుకు ఇరువైపులా అప్రోచ్ లేకపోవడంతో వాహనదారులు తరచూ పడిపోతున్నారని స్థానికులు చెబుతున్నారు. రోడ్డుకు ఒకవైపున వంట కాలువ ఉండడం వల్ల కోతకు గురవుతుందని ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా అప్రోచ్ నిర్మాణం చేపట్టాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.


యర్రపోతవరం వంతెన వద్ద అప్రోచ్ లేని రహదారి

ఐక్యతకు వనసమారాధనలు దోహదం


సూర్యప్రకాశ్‌ను సత్కరించి జ్ఞాపిక అందించిన విశ్వబ్రాహ్మణ సంఘ పెద్దలు

రామచంద్రపురం: సంఘ ఐక్యతకు కార్తిక వన సమారాధనలు ఎంతో దోహదపడతాయని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాశ్ అన్నారు. పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లాలో ఆవరణంలో జరిగిన విశ్వబ్రాహ్మణ కార్తిక వనసమారాధనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భీమేశ్వరాలయంలో సీల్డ్ టెండర్లు


ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో టెండర్ల ప్రక్రియ నిర్వహిస్తున్న ఈఓ వెంకట దుర్గాభవాని

రామచంద్రపురం రూరల్: దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామ మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం, ప్రసాదాల తయారీ వంటి వాటికి అవసరమైన కిరాణా, పూజా సామగ్రి, మరుగుదొడ్ల నిర్వహణ సామగ్రి తదితర వాటిని ఒక సంవత్సర కాలం అందజేసేందుకు సీల్డు టెండర్ల ప్రక్రియ బుధవారం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని ఈఓ, దేవదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గాభవాని బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ టెండర్ కమ్ టెండర్ ప్రక్రియలో నిర్వహించగా ఈ టెండర్లు రాలేదని, సీల్డ్ టెండర్లు 18 రాగా వాటిలో రెండు టెండరుదారుని సంతకాలు లేకపోవడంతో తిరస్కరించామన్నారు. మిగిలిన 16 టెండర్లలో తక్కువ కోట్ చేసిన వారి వివరాలతో ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ బాలాజీ రాంప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం మండలం కార్యదర్శులు

కపిలేశ్వరపురం-1	కె.శివచక్రవర్తి	9948970046
కపిలేశ్వరపురం-2	కె.పండు	9441818405
తాతపూడి	బ్రహ్మాజీరావు	9381725156
అంగర-1	ఆర్ఎంవీవీఎస్ ఈశ్వరరావు	9618861999
అంగర-2	మహమ్మద్ అలీ షేక్	9652244131
పడమర ఖండ్రిక	పి.సత్తిబాబు	9676273393
వెదురుమూడి	వై. శారద	8790515028
వల్లూరు	కె.సత్తిబాబు	9959545391
నేలటూరు	పి.మోహన్	8008707882
నిడసనమెట్ట	జి.విజయ్‌కుమార్	9550096513
వడ్లమూరు	పి.వెంకటేశులు	8919435971
నల్లూరు	పి.రమేష్	9618988149
కాలేరు	యు.సుప్రియ	7981281398
అచ్యుతాపురం	జి.దేవీప్రసన్న	550124927
టేకి	కె.రామకృష్ణ	9951480999
టేకి	ఎస్.శ్రీనివాసు	8978306474
కేదారిలంక	కె.యశ్వంత్‌కుమార్	7780276777
మాచర	జి.చినబాబు	99853 84544
కోరుమిల్లి-1	ఆర్ఎస్‌వీ కామేశ్వరరావు	908852108
కోరుమిల్లి-2	కె.శంకరమూర్తి	9502121667
నాగులచెరువు	కె.యశ్వంత్‌కుమార్	7780276777
వాకతిప్ప	పి.వెంకటేశులు	8919435971
అద్దంకివారిలంక	జి.చినబాబు	9985384544

అధికారుల ఫోన్ నంబర్లు

కపిలేశ్వరపురం మండలం

దొరరాజు	సీఐ,మండపేట రూరల్	9440796537
డి.రవికుమార్	ఎస్సై, అంగర పోలీస్ స్టేషన్	9440900770
సాయి చంద్రిక	ఏఈ డ్రెయిన్స్, రామచంద్రపురం	8886066939
వై.వెంకటేశ్వరరావు	డిప్యూటీ ఈఈ, ఆర్‌అండ్ బీ, రామచంద్రపురం	9440818285
వి.వెంకటరమణ	ఏఈ, ఆర్‌అండ్‌బీ, మండపేట సబ్ డివిజన్	9440818537
జి.దుర్గాప్రసాద్	ఏపీఎం, ఐకేపీ	9652304198
డేవిడ్‌రాజు	ఎఫ్‌డీఓ, మత్స్యశాఖ	9948029350
కె.రవికిరణ్	ఏపీఓ, ఎన్‌ఆర్‌ఈజీఎస్	7702072981
డీవీ రాఘవులు	మండల ఇంజినీరింగ్ అధికారి	9966526720
కామేశ్వరరావ	ఎండోమెంట్ అధికారి	9908792945
భాస్కరరావు	మేనేజర్, ఆర్టీసీ, ఆర్సీపురం డిపో	7382825536
కేడీఎస్ఎస్‌కుమార్	మేనేజర్, ఆర్టీసీ, రావులపాలెం డిపో	9959225537
వెంకటేశ్వరరావు	ఏఎస్‌డబ్ల్యూఓ, సోషల్ వెల్ఫేర్	9492168780
కె.శివనాగమల్లేశ్వరరావు	కార్మికశాఖ అధికారి	9492555059
డీఎస్ఎన్ మూర్తి	ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్	9849352664
నాగేశ్వరరావు	ఎక్సైజ్ సీఐ ఆలమూరు	9701287828
కోటేశ్వరరావు	ఉద్యాన శాఖాధికారి	8712625210

కూటమి పాలనలో కౌలు రైతుల గగ్గోలు

- హామీకే పరిమితమైన నూతన కౌలు చట్టం
- వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే మేలంటున్న రైతులు



టేకిలో కౌలు రైతుల అవగాహన సమావేశంలో పథకాలపై మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తోట (ఫైల్)

కపిలేశ్వరపురం: ప్రభుత్వమంటే రైతు పక్షాన నిలబడాలి. అడుగడుగునా రైతుకు తోడు నీడగా భరోసా ఇవ్వాలి. అవరమైన నిధులు కేటాయిస్తూ తొలి ప్రాధాన్యత ఇవ్వాలి. కూటమి ప్రభుత్వానికి ఇవేమీ పట్టనట్టుంది. అధికారంలోకి వచ్చి 150 రోజులు పూర్తయినా రాష్ట్రంలో కౌలు రైతులకు పరిపూర్ణమైన సాయమంటూ ఏదీ అందించలేకపోతోంది. నూతన కౌలు చట్టాన్ని తెస్తామన్న హామీ తాలూకు కార్యాచరణ సైతం నత్తనడకన సాగుతోంది.

రైతు పక్షపాతిగా పేరొందిన గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తనదైన శైలిలో అండగా నిలిచింది. సొంత భూమి లేని కౌలు రైతులకు మానవత్వంతో చేయూత ఇచ్చింది. సాధారణ రైతులకు రైతు భరోసా పేరుతో రూ.13,500 సాయమందించినట్టుగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ కౌలు రైతులకు సాయం చేసి సామాజిక న్యాయానికి పెద్ద పీట వేసింది.

విస్మరించిన కూటమి ప్రభుత్వం

రాష్ట్రంలో 25 లక్షల మంది కౌలు రైతులుండగా అత్యధిక సాగుభూమిని కౌలు రైతులే సాగు చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రత్యేక కౌలు చట్టాన్ని రూపొందించి విజయవంతంగా అమలు చేసింది. ఆ చట్టాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. కొత్త చట్టాన్ని తీసుకొస్తామంటూ కాలయాపన చేస్తోంది. ×అన్నదాతా సుఖీభవ¥ పథకాన్ని కౌలు రైతులకు సైతం అమలు చేస్తామంటూ ప్రకటనలు చేశారు. రైతు సంక్షేమ ప్రభుత్వమంటూ ఉపన్యాసాలు ఊదరగొడుతున్న కూటమి నేతల మాటలు ఆచరణకు నోచుకోవడంలేదు. 2024-25 పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం కౌలు చట్టం ఎప్పుడొచ్చేదీ స్పష్టంగా పేర్కొనలేదు.

కౌలు రైతుకు రైతు భరోసా ఇలా...

సాధారణ రైతుకు సాయమందిస్తున్న తీరుగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల కౌలు రైతులకు వైఎస్సార్ రైతు భరోసాను అమలు చేసింది. సాధారణ రైతులకు అందజేస్తున్నట్టుగానే ఏడాది కాలంలో రూ.13,500 సాయమందించింది. భూమిగల రైతు తమ భూహక్కులు పోతాయన్న భావనతో కౌలు రైతుకు సాగు హక్కు ఇచ్చేందుకు అంగీకరించకపోని పరిస్థితుల్లో సమస్య పరిష్కారానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 11 నెలల సాగు హక్కు కల్పిస్తూ ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. దీనిద్వారా భూమిగల రైతుకు చట్టపరమైన చిక్కులేమీ తలెత్తకపోవడంతో స్వేచ్ఛగా కౌలు చేస్తున్న రైతుకు పంట సాగుదారు హక్కు పత్రాన్ని (సీసీఆర్సీ) ఇచ్చేందుకు అంగీకరించేవాడు.

2023లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రెండు నియోజకవర్గాల్లో అందించిన సాయమిలా...

మండలం	కౌలు రైతులు	చేకూర్చిన లబ్ధి
మండపేట	259	1942500
రాయవరం	972	7290000
కపిలేశ్వరపురం	465	3487500
రామచంద్రపురం	916	6870000
కె.గంగవరం	989	7417500
మొత్తం	3,601	2,70,07,500